'మనూ'లో విద్యార్థులు అంతరాయం కల్పిస్తే ఆన్‌లైన్ బోధన

రాయదుర్గం: మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వ విద్యాలయంలో పరిస్థితిని సమీక్షించడానికి యూని వర్సిటీ ఉన్నతాధికారులతో వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ సయ్యద్ ఐనుల్ హసన్ సమావేశమ య్యారు. గచ్చిబౌలిలోని ఉర్దూ విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో ఆదివారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వ హించారు. ముఖ్యంగా విద్యార్థులు తరగతులు బహిష్కరించి ఆందోళనలు చేస్తే అందుకు తగిన నిర్ణయాలు తీసుకోవాలని నిర్ణయించారు. క్యాంప స్‌లో చక్కటి వాతావరణానికి అంతరాయం కల్పిస్తే క్యాంపస్‌లోని వసతి గృహాలను మూసి వేసి, విద్యా ర్థులు వాటిని ఖాళీ చేయించాల్సి వస్తుందని వారు స్పష్టం చేశారు. మిగిలిన సెమిస్టర్ తరగతులను ఎవరికీ ఇబ్బంది కలుగకుండా తరగతులను ఆన్ లైన్ ద్వారా నిర్వహించాలని సమావేశంలో నిర్ణ యించారు. కొందరు కావాలని తరగతులు జరుగ కుండా అంతరాయం కల్పిస్తున్నారని దీన్ని ఎంత మాత్రం సహించేది లేదని అధికారులు స్పష్టం చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడానికి ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామని, ఆ కమి టీకి తమ సమస్యలను వివరించేందుకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఇలాంటిది కాదంటూ అశాంతి వాతావరణం సృష్టించేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే సహించమన్నారు.

'హానర్ వివాంటీస్'కు ఔత్సాహిక సొసైటీ అవార్డు



అవార్డును స్వీకరిస్తున్న హానర్ వివాంటీస్ సొసైటీ ప్రతినిధులు

రాయదుర్గం: ఇటీవల నిర్వహించిన గణేష్ ఉత్స వాల్లో గోపన్‌పల్లిలోని హానర్ వివాంటీస్ కమ్యూనిటీ అసోసియేషన్‌కు 'మోస్ట్ ఎంథ్యూజియాస్టిక్ సొసైటీ' అవార్డు దక్కింది. గణేష్ ఉత్సవ సమితి–2024లో భాగంగా కమ్యూనిటీ పర్యావరణ అనుకూల గణనా థుడిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలను సాంప్రదాయబ ద్ధంగా నిర్వహించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించడం, వివిధ రకాల మహా ప్రసాద వితరణ, భక్తిశ్రద్ధలతో వినాయకుడికి వీడ్కోలు పలకడం వం టి వాటిని పరిగణనలోకి తీసుకొని గ్రేట్ గణేష్ అవా ర్డు–2024 సీజన్–5 తెలంగాణ ప్రభుత్వ సమన్వ యంతో లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్, భాషా సాం స్కృతిక శాఖ సంయుక్త ఈ అవార్డులను అందిం చారు. హానర్ వివాంటీస్ కమ్యూనిటీ అసోసియేషన్ నుంచి శ్రీనివాస్‌బాల, రాహుల్ వెంకట్, వెంకట్ అం బటి, పూజాత్యాగి అవార్డును స్వీకరించారు.

అలరించిన 'శ్రీ కల్యాణం నృత్యరూపకం'





మాదాపూర్: మాదాపూర్‌లోని శిల్పారామంలో ఆదివారం మహతి కళాసమితి గురువు చంద్రశే ఖర్ శిష్యబృందం శ్రీ కల్యాణం నృత్యరూపకాన్ని ప్రదర్శించారు. తాళ్లపాక అన్నమాచార్య సంకేత నాలను నృత్యరూపకంగా ప్రదర్శించి అలరిం చారు. వకుళ మాత, ఎరుకల సాని, ఆకాశరాజు, పద్మావతి, శ్రీనివాసుల కల్యాణం ఘట్టాలను కళాకారులు సౌమ్య, నారాయణమూర్తి, అక్షిత, పవిత్ర, శ్రావణి, సహస్ర, మనస్విని, దుర్గ తది తరులు పాల్గొన్నారు.

మాధవీనగర్ సమస్యలు పరిష్కరిస్తా

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



ఎమ్మెల్యే గాంధీని కలిసి సమస్యలు వివరిస్తున్న కాలనీ వాసులు

ఆల్విన్‌కాలనీ: డివిజన్ పరిధిలోని మాధవీనగర్ కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం కాలనీ వాసులు ఆయనను కలిసి వినతిపత్రం అం దజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ.. త్వరలో కాలనీలో పర్యటించి అసంపూర్తి పనులను పూర్తి చేస్తానన్నారు. సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని, కాలనీలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు. మంచినీటి సరఫరాలో అం తరాయం లేకుండా మెరుగైన మంచినీటి సరఫరా చేయాలని, అవసరమున్న చోట మంచినీటి సర ఫరా సమయం పెంచాలని అధికారులకు సూచిం చారు. కార్యక్రమంలో కాలనీ వాసులు మధుసూద న్‌రెడ్డి, రఘు కుమార్, చిన్నారెడ్డి, కార్తిక్, అనిల్ కుమార్, రాంమోహన్‌రావు, మురళి, ఆంజనే యులు పాల్గొన్నారు.

ఆకర్షిస్తున్న సిల్క్ ఇండియా వస్త్ర ప్రదర్శన





సిల్క్ ఇండియా వస్త్ర ప్రదర్శనలో వస్త్రాలు కొనుగోలు చేస్తున్న మహిళలు

మూసాపేట: మాదాపూర్ శిల్పకళా వేదికలో పండు గలు, వివాహాల సందర్భంగా సిల్క్ ఇండియా వస్త్ర ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఒడిశా ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనలో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన చేనేత కళాకారులు, డిజైనర్లు రూపొందించిన వస్త్ర ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయని నిర్వాహ కులు మానస్ ఆచార్య తెలిపారు. ఈ వస్త్ర ప్రద ర్శనలో సిల్క్ ఫ్యాబ్రిక్‌తో తయారు చేసిన అనేక రకాల చీరలు, దుస్తులు కూడా అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన బం కర్ క్రాఫ్ట్ చీరలు, కంత స్టిచ్ సిల్క్ చీరలు, బేలు చీర, పశ్చిమ బెంగాల్‌కు చెందిన టాంగైల్, లక్నో చికాన్ వర్క్, బనారస్ సిల్క్ జమ్దానీ సిల్క్ చీరలు, పిఫాన్‌లతో సహా భారతదేశం నలు మూలల నుంచి కళాకారులు, హస్త కళాకారులతో తయారు చేయబడిన చీరలను ఈ ప్రదర్శించారు. రాజస్థాన్, గత్వాడా నుంచి బంధేజ్, బ్లాక్, సం గనేరి ప్రింట్, గుజరాత్ నుంచి బంధిని, పటోలా, ఖాదీ సిల్క్ టస్సార్ సిల్క్ వంటి వాటిని ఒకే చోట ప్రదర్శిస్తున్నామని తెలిపారు. అదే విధంగా ధర్మ వరం స్టైల్‌లో నేసిన సూట్లు, బంగారు జరీ అం చుల చీరలు, ఆంధ్రప్రదేశ్, గద్వాల్ చీరలు విని యోగదారులను ఆకట్టుకుంటున్నాయన్నారు. ఈ ప్రదర్శన ఈ నెల 28 వరకు ఉదయం 11 నుంచి రాత్రి 8 గంటల వరకు అందుబాటులో ఉంటుం దని తెలిపారు. అన్ని డెబిట్, క్రెడిట్ కార్డుల సౌకర్యం ఉందని తెలిపారు.

పోలీస్ సిబ్బందికి వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు చేయించుకున్న బాలానగర్ జోన్ డీసీపీ సురేష్

మూసాపేట: కూకట్‌పల్లి రాందేవ్‌రావు హాస్పిట ల్‌లో బాలానగర్ పోలీస్ డివిజన్ పరిధిలోని ఎనిమిది పోలీస్ స్టేషన్ల సిబ్బందికి ఆదివారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమాన్ని బాలానగర్ జోన్ డీసీపీ సురేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలోని అన్ని వర్గాలకు వైద్య సేవలను అందించడంలో రాందేవ్ రావ్ హాస్పిటల్ ముందుంటుందని పేర్కొన్నారు. అల్లాపూర్, సనత్ నగర్, బాలానగర్, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, జీడిమె ట్ల, బాచుపల్లి, జగద్గిరిగుట్టలకు చెందిన కానిస్టే బుల్స్, సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటి పరీక్షలు, బోన్ మినరల్ డెన్సిటీ, బీఎంఐ, న్యూట్రిషనల్ అసెస్మెంట్ వంటి పరీక్షలతో పాటు సాధారణ పరీక్షలు కూడా నిర్వహించారు. హాస్పి టల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్‌ను పోలీస్ అధికారులు సన్మానించారు. హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబు, కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాస్‌రావు, బాలానగర్ ఏసీపీ హనుమంతరావు, నిర్వాహకులు విక్రమ్‌దేవ్‌రావ్, మీరారావ్, అపర్ణరావ్, ప్రశాంత్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు, ఆసుపత్రి డాక్టర్లు పాల్గొన్నారు.

బొటానికల్ గార్డెన్ ర్యాంప్ కలిసే చోట ఫ్లై ఓవర్‌పై ఉన్న మలుపు ఇదే..



యమపురికి పిలుపు

కొత్తగూడ ఫ్లైఓవర్‌పై రక్షణ చర్యలు కరువు

- ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు
- మీనమేషాలు లెక్కిస్తున్న జీహెచ్‌ఎంసీ

గచ్చిబౌలి: ఫ్లై ఓవర్‌పై రక్షణ చర్యలు తీసుకోక పోవడంతో వాహనదారులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఫ్లై ఓవర్ మలుపు, అధిక వేగం వాహనదారుల ఉసురు తీస్తున్నాయి. బొ టానికల్ గార్డెన్ నుంచి ఫ్లై ఓవర్‌ను కలిసే చోట షార్ప్ కర్వ్ ఉండటంతో తరుచుగా ప్రమా దాలు చోటు చేసుకుంటున్నాయి. రెండు ప్రమాదాల్లో ముగ్గురు యువకులు దుర్మరణం పాలయ్యారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం హయాం లో కోవిడ్ సమయంలో ఎస్‌ఆర్‌డీపీ పనుల్లో భాగంగా ట్రాఫిక్ నియంత్రణ కోసం ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లు, లింకు రోడ్లు పెద్ద ఎత్తున చేపట్టారు. కొత్తగూడ ఫ్లై ఓవర్ పను లకు శంకుస్థాపన జరిగినా పనులు పూర్తికి మూడేళ్లు పట్టింది. 2023 జనవరి 1న అప్పటి మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ఫ్లై ఓవర్‌ను ప్రారంభించారు. రూ. 263 కోట్ల నిధులతో గచ్చిబౌలిలోని ఎస్ఎల్ ఎన్ టెర్మినస్ నుంచి కొండాపూర్ ఆర్టీఓ ఆఫీస్ వరకు 2,216 మీటర్ల ఫ్లైవర్, మసీద్‌బండ నుం చి బొటానికల్ గార్డెన్ జంక్షన్‌లో ఫ్లై ఓవర్‌ను కలుపుతూ 401 మీటర్ల ర్యాంప్‌ను ఏర్పాటు ఏర్పాటు చేశారు.

రక్షణ చర్యలు ఇలా..

- ఫ్లై ఓవర్ పిట్ట గోడలపై గ్రిల్స్ ఏర్పాటు చేయాలి. గ్రిల్స్ ఉంటె బైక్ ఢీ కొట్టినా కిందపడే అవకాశం ఉండదు. గాయాలతో బయటపడే అవకాశం ఉంటుంది.
- మలుపు కనిపించే విధంగా ఫ్లై ఓవర్‌పై రేడియం క్యాట్ ఐస్ ఏర్పాటు చేయాలి.
- అంతే కాకుండా వేగ నియంత్రణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి.
- వేగ నియంత్రణ కోసం రంబుల్ స్ట్రిప్స్ అమర్చాలి.

యమ డేంజర్..

ఫ్లై ఓవర్‌కు ర్యాంప్ కలిసే చోట షార్ప్ కర్వ్ ఉంది. అతి వేగంగా వచ్చినా, సడన్ బ్రేక్ వేసిని ద్విచక్ర వాహనదారులు ఫ్లై ఓవర్ పై నుంచి ఎగిరి కిందపడాల్సిందే. ఇప్పటికీ రెం డు ప్రమాదాలు చోటు చేసుకున్నా జీహెచ్‌ఎం సీ మాత్రం ఏమి పట్టనట్లు వ్యవహరించడం వాహనదారులకు ఆందోళన కల్గిస్తోంది. అటు పోలీసులు, ఇటు జీహెచ్‌ఎంసీ అధికారులు సమన్వంతో వ్యవహరించి రక్షణ చర్యలు తీసు కోవాలని వాహనదారులు కోరతున్నారు.



కొత్తగూడ-బొటానికల్ ఫ్లై ఓవర్

బయో డైవర్సిటీ ఘటనలను గుర్తు చేస్తున్నాయి..

గచ్చిబౌలి బయో డైవర్సిటీ ఫ్లై ఓవర్‌పై రక్షణ చర్యలు లేకపోవడంతో సెల్ఫీలు తీసుకుంటుండగా వాహనం ఢీ కొట్టడంతో ఇద్దరు యువకులు కిందపడి ప్రాణాలు కోల్పోయారు. అంతే కాకుండా వోక్స్ వ్యాగన్ కారు అదుపు తప్పి కింద పడటం తో బస్సు కోసం వేచి ఉన్న ఓ మహిళ చనిపోయింది.. ఫ్లై ఓవర్ డిజైన్‌లోనే లోపాలు ఉన్నాయని పెద్ద ఎత్తున విమ ర్శలు రావడంతో జీహెచ్‌ఎంసీ గ్రిల్స్, రం బుల్ స్ట్రిప్స్, సీసీ కెమెరాలను అమర్చింది. అప్పటి నుంచి ప్రమాదాలు తగ్గాయి. కొత్త గూడ ఫ్లైఓవర్‌ను జీహెచ్‌ఎంసీ ఉన్నతాధి కారులు సందర్శించి రక్షణ చర్యలు చేపట్టా ల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రెండు ప్రమాదాల్లో ముగ్గురు మృతి..

- 2023 సెప్టెంబర్ 8న శ్రీరాంనగర్ కాలనీకి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ చీకటి విగ్నే ష్(24) హిమాలయన్ బుల్లెట్‌పై బయలుదే రాడు. బొటానికల్ గార్డెన్ ర్యాంప్‌పై నుంచి ఫ్లై ఓవర్‌కు వేగంగా వెళ్లాడు. మూల మలుపు ఉండటంతో సడన్ బ్రేక్ వేయగా ఎగిరి బొటానికల్ గార్డెన్ జంక్షన్‌లో కింద పడిపోయాడు, తీవ్ర గాయాలపాలై అక్క డిక్కడే మృతి చెందాడు.
- 2024 ఆగస్టు 4న డోమినార్ బైక్‌పై యు.బాల ప్రసన్న(24), సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కందుల రోహిత్(26)లు బొటానికల్ గార్డెన్ వద్ద ర్యాంప్ ఎక్కారు. ఫ్లై ఓవర్‌ను కలిసే చోట బైక్ అదుపుతప్పి పిట్టగోడను ఢీ కొట్టిం ది. దీంతో ఎగిరి బొటానికల్ గార్డెన్ జంక్ష న్‌లో పడి అక్కడికక్కడే మృతి చెందారు. ఈ రెండు ప్రమాదాల్లో ఎంతో భవిష్యత్ ఉన్న యువకులు మృతి చెందడంతో ఆ కుటుం బాలు తీరని శోకం మిగిలింది.

కుట్టు మిషన్ల పంపిణీ



కుట్టు మిషన్లను పంపిణీ చేస్తున్న హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్‌కుమార్

చందానగర్: చందానగర్‌లోని హోప్ ఫౌండేషన్ కార్యాలయంలో ఆదివారం పేద మహిళలకు కుట్టు మిషన్లను హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహి ళలు స్వయం ఉపాధిపై దృష్టి సారించాలన్నారు. హుడా కాలనీ ప్రాంతంలో నివాసముంటున్న వాచ్‌మెన్ వృత్తులు నిర్వహిస్తున్న మూడు కుటుంబాలకు కుట్టు మిషన్లను అందజేయడం జరిగిందన్నారు. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వందలాది మంది మహిళలకు కుట్టు మిషన్లను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ

శేరిలింగంపల్లి: ముఖేష్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నల్లగండ్ల రైల్ ఓవర్ బ్రిడ్జి కింద నివాసం ఉండే పేదలకు పండ్లు, బిస్కట్స్ ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని తెలిపారు.

రామాయణం చదివితే మానసిక ప్రశాంతత

మోతీనగర్: నిత్యం భగవద్గీత, రామాయణం చది వితే మానసిక ప్రశాంతత లభిస్తుందని మోతీనగర్ సీనియర్ సిటిజన్స్ కౌన్సిలింగ్ అధ్యక్షుడు డాక్టర్ ఎస్‌వీ ప్రసాద్ అన్నారు. ప్రతి ఆదివారం విద్యార్థు లకు ఉచితంగా శిక్షణ ఇస్తున్న వేద పండితులు వడ్లమాని సూర్యనారాయణ శర్మ దంపతులను మోతీనగర్ సీనియర్ సిటిజన్స్ కౌన్సిలింగ్ ఆధ్వ ర్యంలో ఆదివారం ఆయన నివాసంలో సన్మానిం చి నూతన వస్త్రాలను అందించారు. రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించే విధం గా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, బ్రహ్మానందారెడ్డి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజావాణి కార్యక్రమం

రాజేంద్రనగర్: సర్కిల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు ఉప కమిషనర్ రవి కుమార్ తెలి పారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ఈ ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈ ప్రజా వాణి కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీకి సంబంధిం చిన అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొంటారని వెల్లడించారు. సర్కిల్ పరిధిలోని అత్తాపూర్, రాజేంద్రనగర్, మైలార్‌దేవ్‌పల్లి, శాస్త్రిపురం, సులేమాన్‌నగర్ డివిజన్లకు చెందిన ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజావాణి ఫిర్యాదు చేసి సమస్య పరిష్కారాన్ని పొందాలని కోరారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



పరీక్షలు చేస్తున్న వైద్యులు

మియాపూర్: చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తిశ్రీనగర్ పార్కులో గల హెల్త్ కేర్ సెంట ర్‌లో ఒమెగా ఆసుపత్రి, గచ్చిబౌలి వారి సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఎత్తు, బరువు, కంటి, దంత, రక్తపోటు, షుగర్, పల్స్, ఈసీజీ, 2డి ఎకోతో పాటు మహిళలకు ప్యాప్స్‌మియర్, మామోగ్రఫి మొదలగు కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ నిహాలా షరీ న్, సాయితేజ, అనూష, ప్రసాదరెడ్డి, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు సీతారా మయ్య, సుమన్ రెడ్డి, సురేష్, శేఖర్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్, వాణి, సాంబశివరావు, చౌదరీ, మల్లేశ్వరి, పూర్ణచంద్రరావు, ఆసుపత్రి ప్రతినిధులు అనురాగ్, వెంకటేష్, కౌండిన్యశ్రీ, వెంకటేశ్వ రరాజు తదితరులు పాల్గొన్నారు.

యశోద హాస్పిటల్‌లో ల్యాప్-యూరో 2024 సదస్సు



సదస్సులో పాల్గొన్న డాక్టర్లు

మాదాపూర్: మాదాపూర్ యశోద హాస్పిట ల్‌లో ల్యాప్-యూరో 2024 అడ్వాన్స్‌డ్ లాప్రోస్కోపిక్, రోబోటిక్ యూరాలజీ ప్రొసీజర్లపై అత్యాధునిక కాన్క్లేవ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా యశోద హాస్పిటల్ సీనియర్ యూరాలజిస్ట్ డాక్టర్ గుత్తా శ్రీనివాస్ మాట్లాడుతూ.. సదస్సులో పీడియాట్రిక్, యూరో అంకాలజీ, రీకన్స్ట్ర క్టివ్ యూరాలజీ, రీనల్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌ల ఆవిష్కరణలపై దృష్టిసారించినట్లు తెలిపారు. రాడికల్ ప్రోస్టేటెక్టమీ నుంచి మూత్రపిండాల మార్పిడి వరకు కీలమైన అంశాలపై చర్చలను నిర్వహించినట్లు తెలిపారు. పలు లైవ్ వర్క్‌షాప్‌లను నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనం త్‌కుమార్‌లతో పలు అన్ని అంశాలకు చెం దిన డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఆపన్నహస్తం సీఎంఆర్‌ఎఫ్

ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

పటాన్‌చెరు: సీఎం సహాయనిధి నిరుపే దలకు ఆపన్నహస్తం అందిస్తోందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో నియోజకవర్గంలోని 118 మంది లబ్ధిదా రులకు మంజూరైన రూ. 43 లక్షల సీఎం సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ.. నిరుపేదల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి పని చేస్తున్నారని అన్నారు. పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజాపాలన అందిస్తున్నామన్నారు. త్వరలో అర్హులకు తెల్లరేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నగేశ్ యాదవ్, నరసింహారెడ్డి, వెంకటేశ్, రాము, రాజు, సం జీవరెడ్డి, ఇమ్రాన్ పాల్గొన్నారు.

చెక్కు అందజేత

మునిపల్లి(అందోల్): సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.14 వేల చెక్కును మాజీ ఎంపీపీ రాంరెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆదివారం మం డలంలోని తాటిపల్లి గ్రామానికి చెందిన ఏడాకులపల్లి దుర్గయ్య కుటుంబ సభ్యురాలు లక్ష్మమ్మకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకట లక్ష్మారెడ్డి మాజీ సర్పంచ్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో చెక్కును అందజేశారు.

'దేవర' ప్రీ రిలీజ్ ఈవెంట్ రద్దు

మాదాపూర్: దేవర ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఎక్కువ మంది జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు రావడంతో భద్రతా కారణాల వల్ల ప్రీ రిలీజ్ రద్దు చేశారు. ఆదివారం దేవర సినిమా ప్రీరిలీజ్ కోసం వివిధ ప్రాంతాల నుంచి అభిమానులు వచ్చి అత్యుత్సాహంతో ఫర్ని చర్, అద్దాలు ధ్వంసం చేశారు. 3వేల మం దికి పాస్‌లు జారీ చేసినప్పటికి అంతకు మించి వేలల్లో అభిమానులు తరలిరావడం తో భద్రతా కారణాల వల్ల ప్రీరిలీజ్ రద్దు చేసినట్లు తెలిపారు.

నేటి నుంచి 28 వరకు మెగా లోక్ అదాలత్

గచ్చిబౌలి: మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈనెల 23 నుంచి 28వ తేదీ వరకు ఈ మెగా లోక్ అదాలత్ నిర్వహించనున్నారు. ఈ లోక్ అదాలత్‌లో డ్రంకన్ డ్రైవ్ కేసు, డ్రైవింగ్ లైసెన్స్ కేసు క్లియర్ చేసుకోవాలని గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీసులు కోరారు. డాక్యుమెంట్లు రెండు సెట్ల ఆధార్ జిరాక్స్ పత్రాలు సమర్పించి కేసు కోసం హాజరై పరిష్కరించుకో వాలని వారు సూచించారు. మరిన్ని వివరాలకు కోర్టు పీసీ బాబు రావు ఫోన్ నెంబర్ 9676765480లో సంప్రదించాలి.

చురుగ్గా బీజేపీ సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వేణుగోపాల్‌రెడ్డి, రాధాకృష్ణ యాదవ్ తదితరులు

చందానగర్: మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాతృశ్రీనగర్ కాలనీలో ఆదివారం బీజేపీ సభ్యత్వ నమోదును ఇన్‌చార్జి వేణు గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కంటెస్టెడ్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీ శ్రేణులకు బీజేపీ గొప్పతనాన్ని, నరేంద్ర మోదీ నాయకత్వ ప్రతిభను తన మాటల్లో వివరించారన్నారు. కాలనీలో 2000కు పైగా సభ్యత్వాలు నమోదు చేయించగలిగే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ నాయకులు సూర్ల శ్రీశైలం కురుమ, రంజిత్‌కుమార్, మహేష్, సత్యనారాయణ, అల్లాడి ప్రవీణ్, ముఖేష్, వంశీ, నాగే శ్వరరావు పాల్గొన్నారు.

సందడిగా జూనియర్స్ ఫ్యాషన్‌వీక్



మాదాపూర్: చిన్నారులు ర్యాంప్‌పై క్యాట్ వాక్ చేసి సందర్శకులను అలరిం చారు. మాదాపూర్‌లోని వెస్టిన్ హోటల్‌లో ఆదివారం జూనియర్స్ ఫ్యాషన్‌వీక్ షోను నిర్వహించారు. చిన్నారులు పాల్గొని ర్యాంప్‌వాక్ చేశారు. పలు రాష్ట్రాలకు చెందిన చిన్నారులు 100 మందికి పైగా పాల్గొని పలు బ్రాండ్‌ల ఉత్పత్తులను ధరించి ర్యాంప్ వాక్ చేశారు. తిరుమల గిరి నాగ చెర్విక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు.

ప్రశంసా పత్రంతో సత్కారం

రాజేంద్రనగర్: రవీంద్రభారతి మినీ హాల్‌లో ఆదివారం జీవన తత్వగీత విశ్వజన సంహిత శ్రీమద్భగవద్గీత పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భవానీ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన కవి సమ్మేళనంలో డాక్టర్ వేము వందనం పాల్గొని శ్రీ మద్భగవద్గీతపై కవితా పఠనం చేసినందుకు ఆయనకు సాహిత్య వేదిక అధ్యక్షులు డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి భవానీలు ప్రశంసా పత్రం అందజేసి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.


నూతన మత్స్యకార సంఘం ఏర్పాటు



నూతన సంఘం పత్రాలు అందుకుంటున్న మత్స్యకారులు

పటాన్‌చెరు టౌన్: జిన్నారం మండలం ఊట్ల గ్రామపంచాయతీ మత్స్యశాఖ సంఘంలో 20 సంవత్సరాల నుంచి నడుస్తున్న సమ స్యకు రెండు గ్రామాల ప్రజలు పరిష్కారం చేసుకున్నారు. ఆది వారం కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్‌ను చిట్కుల్ ఎన్‌ఎం ఆర్ కార్యాలయంలో సంఘం సభ్యులు కలిసి, ఆయన చేతుల మీదుగా ఊట్ల మత్స్యశాఖ సంఘం నుంచి ఐదు కుంటలను, దాదిగూడ గ్రామానికి సంబంధించి నూతనంగా ఏర్పాటైన మత్స్యశాఖ సంఘం సభ్యులు పత్రాలు అందుకున్నారు. పూర్తి ప్రక్రియకు సహకరించిన నీలం మధు ముదిరాజ్‌కి సంఘం సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వావి లాల సింగిల్ విండో మాజీ చైర్మన్ మాణిక్యరావు ముదిరాజ్, సం గారెడ్డి జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ మహేశ్ ముదిరాజ్, దాదిగూడ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్, సంఘం నాయ కులు సత్యనారాయణ, శ్రీనివాస్, భిక్షపతి, శ్రీనివాస్, దేవేందర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

పేదల సమస్యలు తీర్చండి



వైఎస్సార్ కాలనీలో రోడ్ల దుస్థితిని చూపుతున్న నాయకులు

మణికొండ: మున్సిపాలిటీ పరిధిలోని నెమలినగర్(వైఎస్సార్ కాలనీ)లో వందలాది మందికి అప్పటి దివంగత సీఎం రాజశేఖర్ రెడ్డి హయాంలో ఎస్‌ఎస్‌ఆర్‌ఎంయూ గృహాలు ఇవ్వటంతో 100 కుటుంబాలు స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. పేదలు నివసి స్తున్న కాలనీల్లో తాగునీటి సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారని, గతంలో ఇదే విషయాన్ని ప్రశ్నిస్తే ఒక్క కనె క్షన్ ఇచ్చి చేతులు దులుపుకున్నారని సీపీఎం పార్టీ మండల కన్వీ నర్ రుద్రకుమార్ ఆరోపించారు. ఆదివారం కాలనీలో పర్యటిం చిన వారు అక్కడి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. అధికా రులు వెంటనే స్పందించి రోడ్ల మరమ్మత్తులు, ప్రతి బ్లాక్‌కు నీటి కనెక్షన్‌లను ఇవ్వటంతో పాటు ట్యాంక్‌ల ద్వారా నీటి సరఫరాను పునరుద్ధరించాలని రుద్రకుమార్ డిమాండ్ చేశారు. పార్టీ నాయ కులు ప్రవీణ్‌కుమార్, అశోక్, సావిత్రి, శివాని పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు అండగా ఉంటాం

మణికొండ: నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఆటో డ్రైవర్లకు అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ప్రధాన కార్య దర్శి ప్రదీప్‌కుమార్ అన్నారు. ఆదివారం వట్టినాగులపల్లి గ్రామం లో ఆటో డ్రైవర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆటోడ్రైవర్లు మాట్లాడుతూ.. మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించటంతో తమకు ఆదాయం తగ్గిందన్నారు. తమకు నెలకు ఇంత మొత్తం ఇచ్చి ఆదుకునేలా చూడాలని కోరారు. ఈ నేపథ్యం లో మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి ప్రదీప్‌కుమార్ డ్రైవింగ్ లైసె న్స్‌లు లేని వారికి వాటిని తమ డబ్బుతో ఉచితంగా ఇప్పిస్తామని, రాబోయే రోజుల్లో ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.